నరసాపురంలో మురుగు సమస్యకు చెక్

- అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తొలిదశ పనుల ప్రారంభానికి సన్నాహాలు
- తొలిదశలో రూ.87 కోట్లతో పనులు మొదలు
- రూ.220 కోట్లతో మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ప్రాజెక్ట్


పట్టణంలోని రాయిపేటలో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ

నరసాపురం: స్థానిక మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.220 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించి రూ 47 కోట్లతో మొదటి దశలో పనులు ప్రారంభించడానికి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మొదటి దశలో 1 నుంచి 9 వరకూ వార్డుల్లో పనులు మొదలు పెట్టేలా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో అంచనాలు, పనుల ప్రణాళికలు తయారు చేసే పనిలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థతో పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థకు మోక్షం కలగనుంది. పట్టణం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించడానికి రూ.220 కోట్ల అంచనాలతో రూపొందించిన ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2022 నవంబర్‌లో ఆమోదం తెలిపింది. అంతేకాకుండా మొదటి దశలో పనులు చేపట్టడానికి రూ.87 కోట్లు మంజూరు చేశారు. దీంతో రాబోయే 50 ఏళ్ల వరకూ ఇక పట్టణంలో డ్రెయినేజీ ఇబ్బందులు ఉండని విధంగా అండర్ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణానికి రూపకల్పన చేశారు.

గతంలో పట్టించుకోని ప్రభుత్వాలు

పట్టణం డ్రెయినేజీ వ్యవస్థ క్షీణదశకు చేరుకుంది. గత టీడీపీ హయాంలో ప్రణాళికాబద్ధంగా డ్రెయినేజీ నిర్మించకపోవడం, పనుల్లో నాణ్యతా లోపాలు పరిస్థితిని మరింతదిగజార్చాయి. పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ ప్రక్షాళనకు భారీ ప్రాజెక్ట్ మంజూరవుతుందని గత టీడీపీ పాలకులు ఎన్నో ఏళ్ల నుంచి హామీలు గుప్పిస్తూ వచ్చారు. కానీ ప్రత్యేక ప్రాజెక్ట్ సంగతి అటుంచి ప్రస్తుతంఉన్న డ్రెయినేజీలు సవ్యంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత పాలకుల హయాంలో నిర్మించిన కొద్దిపాటి డ్రెయిన్స్ కూడా ప్రణాళికాబద్ధంగా లేకపోవడం అవి నిరుపయోగంగా మారాయి. నాణ్యతా లోపాలతో చాలా డ్రెయిన్స్ శిథిలమయ్యాయి.

అన్ని డ్రెయిన్స్ అధ్వానమే

ప్రస్తుతం పట్టణంలో చాలా ప్రాంతాల్లో డ్రెయినేజీ ఇబ్బందులున్నాయి. పట్టణంలో బస్టాండ్ సెంటర్, మాధవాయిపాలెం, రాయపేట, రుస్తుంబాద ప్రాంతాల్లో ప్రధాన డ్రెయినేజీలున్నాయి. వార్డులోని పలు వీధుల్లో ఉన్న ఉప డ్రెయిన్లన్నీ ఈ ప్రధాన డ్రెయినేజీల్లో కలుస్తాయి. ఇక డ్రెయినేజీలు అధ్వానంగా ఉండడంతో వర్షం వస్తే బస్టాండ్ ఏరియా, పొన్నపల్లి, నందమూరి కాలనీ, వైఎస్సార్ నగర్ ప్రాంతాలు వర్షంనీరు పారక నీటమునుగుతున్నాయి.. అలాగే 21, 22,23, 24, 25, 26, 27 వార్డులు, పొన్నపల్లి, మాధవాయిపాలెం, స్టేషన్ పేట ప్రాంతాల్లో మైనర్ డ్రెయిన్స్ శిథిలమయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రాజెక్ట్‌తో మొత్తం డ్రెయినేజీ వ్యవస్థ సమస్యకు చెక్ పడనుంది.

డ్రెయినేజీ సమస్యల పరిష్కారం



పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. లెవెల్స్ ఎక్కడా సరిగాలేవు. ఏవో నిధులతో కట్టేశాము అన్నట్టుగా డ్రెయినేజీలు గతంలో కట్టేశారు. దీంతో కొద్దిపాటి వర్షం వస్తే డ్రెయినేజీల్లో నీరంతా రోడ్లమీదే ఉంటుంది. రూ.220 కోట్లు అంచనాలతో రూపొందించి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ప్రాజెక్ట్‌కు సీఎం ఓకే చెప్పడం, మొదటి దశలో రూ.87 కోట్ల పనులకు ఫైనాన్షియల్ అనుమతులు ఇచ్చాం. మొదటి దశ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్

చాంబర్స్ కళాశాలలో మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్


మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు పాల్గొన్న విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించారు. ఆదివారం కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు చాంబర్స్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ఏర్పాటు చేసినట్లు కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహరావు తెలిపారు. ఈ మెరిట్ టెస్ట్‌కు 486 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ మెరిట్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రామరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట ఓల్గ, తటవర్తి కృష్ణమూర్తి, దేవరపు లక్ష్మీనారాయణ, జల్లూరి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

శరవేగంగా రహదారుల విస్తరణ పనులు


కవిటంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు, ఇతర నాయకులు

పోడూరు: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. కవిటం గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు ఆధ్వర్యంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వనిధులు రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన పాలకొల్లు-మార్టేరు రహదారి విస్తరణ-అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కలను సాకారం చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీరంగనాధరాజు మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వ నిధులు సుమారుగా రూ.3 కోట్ల వ్యయంతో కవిటం-గుమ్మలూరు రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం తలపెట్టిన పాలకొల్లు-మార్టేరు రహదారి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల గోపి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పోడూరు, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, మండల కన్వీనర్‌లు పిల్లి నాగన్న, పితాని చిన్నా, సర్పంచ్‌లు చుట్టుగుల్ల పూర్ణిమ, శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఎంపీటీసీ సభ్యుడు కుక్కల సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, మాజీ వైస్‌చైర్మన్‌లు చేకూరి సూరిబాబు, పడాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సోషల్ ఆడిట్


మేడపాడులో మాట్లాడుతున్న డీఆర్‌పీ దార్ల వెంకటేశ్వర్లు

యలమంచిలి: మేడపాడు గ్రామంలో 2022–23 సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులకు ఈ నెల 24 నుంచి 28 వరకు సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేశారు. ఆ వివరాలను వివరించేందుకు ఆదివారం సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో డీఆర్‌పీ దార్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో మేడపాడు గ్రామంలో రూ.24,48,079 విలువైన 103 పనులు చేసినట్లు వివరించారు. సచివాలయ భవనానికి రూ.3,71,426 ఖర్చు పెట్టారన్నారు. ఈ పనులన్నింటినీ తనిఖీ నిర్వహించగా మస్తరు దిద్దుబాటు చేసి రూ.4 వేలు అధికంగా డ్రా చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో ఇల్లు నిర్మించుకున్న కొల్ల మేరీరూన్స్‌కి వెళ్లాల్సిన రూ.4410 వేరొకరి ఖాతాకు వెళ్లినట్లు గుర్తించారు. ఆ డబ్బును మేరీరూన్స్‌కి తిరిగి గ్రామ సభలో ఇప్పించారు. విత్తనాల బేబి పేరు మీద ఉన్న ఇంటి స్థలంలో వేరొకరు ఇల్లు నిర్మించుకున్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ నాయకులు గంధం సత్యకీర్తి, డేగల వెంకటేశ్వరరావు, అడబాల రామ్మోహనరావు, వర్ధనపు వెంకటేశ్వరరావు ఎస్‌ఆర్‌పీ కె.మన్మధరావు, టెక్నికల్ అసిస్టెంట్ జీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశయన సంఘీయుల సమస్యలు పరిష్కారానికి కృషి


గుడాల గోపిను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీశయన సంఘీయులు

పాలకొల్లు అర్బన్: శ్రీశయన సంఘీయుల కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించడంతో పాటు, సంఘ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం శ్రీ శయన సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా గుడాల గోపిని కలిసి శాలువాతో సత్కరించి వినతిపత్రం అందజేశారు. సంఘ అధ్యక్షుడు గొర్రెల మణికంత, ఉపాధ్యక్షుడు భోగాది శ్రీనివాస్, కార్యదర్శి కామర్ల వెంకటేష్, అత్యం చంద్రశేఖర్, ముడుమించి చిన్ని తదితరులు గోపిని కలిసి వారిలో ఉన్నారు.

వడలిలో ధర్నా


వడలిలో రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న దళిత సంఘాలు

పెనుగొండ: వడలిలో ఆర్చి నిర్మాణంపై ఇరువర్గాల మధ్య ఏర్పడిన మనస్పర్థలు సమస్యాత్మకంగా మారాయి. సమస్యలపై చర్చలు జరుగుతుండగానే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫ్లెక్సీని కొందరు చించివేశఋూరు. దీంతో దళిత సంఘాల నాయకులు ఆదివారం వడలిలో పెనుగొండ సిద్ధాంతం రహదారిలో ధర్నా నిర్వహించి, వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. 2016లో ఆర్చి నిర్మాణానికి పంచాయతీ తీర్మానంతో దళిత సంఘాల నాయకులు అనుమతులు పొందారు. అదే ప్రాంతంలో గౌడ సంఘానికి చెందిన రామాలయం నిర్మాణం జరగడంతో ఇరువర్గాల మధ్య నాలుగు నెలలుగా వాదనలు ప్రారంభమయ్యాయి. ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించుకొన్నా సమస్య కొలిక్కి రాలేదు. ఈ తరుణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫ్లెక్సీ చింపి వేయడంతో వివాదంగా మారింది. దీనిపై దళిత సంఘాల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలంటూ మాల మహానాడు, కేవీపీఎస్, జైబీమ్ స్థానిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. రామాలయం పడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారంటూ ర్యాలీ నిర్వహించి దుష్ప్రచారం చేసిన వారిపైనా, ఫ్లెక్సీ చింపినవారిపైనా కేసు నమోదు చేసే వరకూ ఆందోళన విరమించేది లేదంటూ నిరసన కొనసాగించారు. కాగా, దళిత సంఘాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నరసాపురం డీఎస్పీ రవి మనోహరచారి తెలిపారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరిస్తామని వివరించారు.

అంకితభావంతో పనిచేయాలి


కలగంపూడిలో బుచ్చిరాజును కలిసి కృతజ్ఞతలు చెబుతున్న మంద హరికుమార్

యలమంచిలి: అంకితభావంతో పనిచేసి ఇచ్చిన పదవికి న్యాయం చేయాలని వైఎస్సార్ సీపీ యలమంచిలి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు కోరారు. యలమంచిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన మంద హరికుమార్ ఆదివారం బుచ్చిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే ఎస్సీలకు నాయకత్వం వహించే అవకాశం రావడం అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలని బుచ్చిరాజు కోరారు. కార్యక్రమంలో ఉచ్చుల స్టాలిన్, జవదాల సువర్ణరాజు, విప్పర్తి నవీన్, మోకా నరసింహారావు, బొంతు వెంకట కర్ణారెడ్డి, పోలుకొండ వెంకటేశ్వరరావు, వీరా ఉమాశంకర్, నిమ్మకాయల రామకృష్ణ, కల్యాణం గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

పెనుగొండ: వడలి గ్రామ దేవత మందాలమ్మ ఆలయాభివృద్ధికి విశాఖపట్నానికి చెందిన డాక్టర్ రత్నాచారి మనమరాలు డాక్టర్ కలిగొట్ల సుమేధ మేఘన రూ.10 వేల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ వి.సూరిబాబుకు ఆదివారం అందించారు. ఆలయాభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న దాతలను పలువురు అభినందించారు.

మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ


కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో దళిత జేఏసి ఆధ్వర్యంలో 40 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ఉచితంగా రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజ్ కుమార సౌజన్యంతో అందించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొడే యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాశ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా కుట్టు మెషీన్లు పంపిణీ చేయడం అభినందనీయమని రాజ్ ట్రస్ట్ రాజ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో దళిత జేఏసి కన్వీనర్ యేలేటి న్యూటన్, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా సుందరకుమార్, బాలకృష్ణ, కొరప్రాటి అనిత, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు.

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన

నరసాపురం: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయ తెలిపాయి. ఉదయం 10.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను నరసాపురం ఆర్డీఓ ఎంఏ అంబరీష్ స్వీకరిస్తారు. డివిజన్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు తమ దరఖాస్తులు అందించాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పాలకొల్లు అర్బన్: పదో తరగతి విద్యార్థులకు మార్కుల శాతం పెరగడానికి ప్రభుత్వం అందజేస్తున్న స్టడీ మెటిరీయల్ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు కోరారు. పాఠశాల ఆవరణలో జిల్లా పరిషత్ నుంచి అందజేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 18వ వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, పీఎంసీ చైర్మన్ కెల్లా పెద్దిరాజు, హెచ్ఎం ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ముగిసిన బల్ల పూజలు


దగ్గులూరులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూరు, గవరపేట రజక జన సంఘీయులు సంయుక్తంగా ఆదివారం బల్లపూజలు జరుపుకున్నారు. సంక్రాంతి రోజున బల్లకు పూజలు చేసి బట్టలు ఉతకడం నిలుపుదల చేశారు. ప్రతి రోజూ బల్లకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఆదివారం గవరపేట, దగ్గులూరు గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మంగళవాయిద్యాలతో పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొని బల్లలకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. సంఘ అధ్యక్షుడు ఆదుర్తి శివరావు, ఉపాధ్యక్షుడు దేవాడ నీల వెంకటేశ్వరరావు, అంతర్వేదిపాలెం చాముండేశ్వరరావు, లంక నరసింహమూర్తి, పాలిమేర సాయి, దేవాడ లక్ష్మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీవనంలో ధ్యానం భాగం కావాలి

ఆకివీడు: ప్రతి వ్యక్తి జీవనంలో ధ్యానం ఒక భాగం కావాలని ధ్యానరత్న, డాక్టర్ ఉండ్రమట్ల సాంబశివరావు పిలుపునిచ్చారు. ధ్యానంలో విశిష్ట సేవలందించిన తనకు అపూర్వమైన డాక్టరేట్ అవార్డును యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా పొందడంతో తన జన్మ ధన్యమైందన్నారు. స్థానిక షాదీఖానలో ఆదివారం ఈ సందర్భంగా పలువురు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ వానపల్లి బాబూరావు మాట్లాడుతూ ఎన్నో సభలు, సమావేశాలు, శిక్షణా తరగతుల ద్వారా ధ్యానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి ఆరోగ్యం కుదుటపడే విధంగా సాంబశివరావు కృషి చేశారన్నారు. లయన్స్ ప్రతినిధి జుంగా దాస్, సీఏ సత్యనారాయణ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, జగ్గరోతు విజయ్‌కుమార్, అంబటి రమేష్, పుప్పాల పండు, ఎండీ.జక్కీ, గుండుగొలను సావిత్రి, గొంట్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ‘ఆసరా మనసారా’


తూర్పుపాలెంలో మహిళా ప్రజాప్రతినిధులతో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని, సీఎం జగన్ బాటలో ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు అత్యంత వైభవంగా అక్కచెల్లెమ్మలకు ఆసరా.. మనసారా అంటూ ఈ నెల 30 నుంచి ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. ఆదివారం తూర్పుపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో సీఎం జగన్ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పేరుతో రుణమాఫీ చేశారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబెట్టేందుకు వారి అండగా సీఎం జగన్ నిలిచారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పూర్తిగా రుణమాఫీ చేయడంతో పోడూరు మండలం తూర్పుపాలెంలో ఆసరా.. మనసారా కార్యక్రమం ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకూ నిర్వహించి, తోబుట్టువులకు ఆత్మీయ విందుతో పాటు, చీరలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నిత్యం 7 వేల మందితో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి, చర్చా గోష్టి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు రుణమాఫీ ఇస్తానని మభ్యపెట్టి, ఎన్నికల సమయంలో ఆఖరులో పసుపు కుంకుమ పేరుతో అక్కచెల్లెమ్మలను మోసం చేశారన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకునే సీఎం జగన్‌కు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంట్ర మండల జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, సర్పంచ్‌లు కోట సరోజినీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గొట్టుముక్కల సోనియా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ, పెనుగొండ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ


ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లి ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాలకొల్లు సీఐగా మంగాదేవి


కె.మంగాదేవి

పాలకొల్లు సెంట్రల్: పట్టణ సీఐగా కె.మంగాదేవి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్‌కు చెందిన మంగాదేవి 2012లో సీఐగా పదోన్నతి పొందారు. అప్పటి నుండి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో సీఐగా పనిచేశారు. ధవళేశ్వరంలో పనిచేసి ప్రస్తుతం ఏలూరు రేంజ్‌లో వీఆర్‌లో ఉంటూ పాలకొల్లు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పట్టణంలో సీఐగా పనిచేసిన డి.రాంబాబు ఏలూరు రేంజ్‌లో వీఆర్‌కు వెళ్లారు.

పెనుగొండ సీఐగా రజనీకుమార్


రజనీకుమార్

పెనుగొండ: పెనుగొండ సీఐగా ఎస్ రజనీకుమార్ ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత పెనుగొండ సీఐ డి.వెంకటేశ్వరరావు భీమవరం డీసీఆర్‌బీకి బదిలీ కావడంతో, రావులపాలెం సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్.రజనీకుమార్ పెనుగొండకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ఈఓకు సన్మానం


ఈఓ సూర్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేపాక వారి సత్రం ఫౌండర్ చైర్మన్ రేపాక వీర్రాజు, ఆలయ సూపరింటెండెంట్ మెండెం స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు జంధ్యం ఉప్పరి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


శేరేపాలెం సర్పంచ్‌ను పరామర్శిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదివారం పరామర్శించారు. మండలంలోని శేరేపాలెం సర్పంచ్ తకుకుల మునేశ్వరరావు భార్య రామ పద్మ కనకదుర్గ ఈ నెల 26న అనారోగ్యంతో మృతి చెందారు. చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదివారం ఉదయం సర్పంచ్ మునేశ్వరరావును పరామర్శించి ఓదార్చారు. వీరితో పాటు మొగల్తూరు పంచాయతీ వార్డు సభ్యుడు జద్దు ఆదినారాయణ, దూసనపూడి సూర్యారావుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు రంగిశెట్టి ఏసు, తన్నీడి గిరి, పాలా రాంబాబు, కొత్తపల్లి బాబి, వేగి బాబి, పడవల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు తదితరులున్నారు.

ఓటు వజ్రాయుధం

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు వజ్రాయుధమని, ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ మేనేజర్ కే శ్రీనివాస్ అన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రయాణికులతో ఓటు హక్కు ప్రాముఖ్యత – వినియోగం అనే అంశంపై అవగాహన, ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చెరుకువాడ రంగసాయి, రైల్వే సూపర్ వైజర్ ఎస్.రాము, ఎస్‌కే చాన్ భాషా, మల్లుల సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.